



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 15 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 10




## పల్లె పోరుకు సన్నద్ధం

తేలిన పల్లె ఓటర్ల లెక్క

పంచాయతీ పాలకుల నిర్ణయంలోనూ మహిళలే కీలకం

ముసాయిదా జాబితా విడుదల

ఈ నెల 21 వరకు అభ్యంతరాల స్వీకరణ

29న తుది జాబితా

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 14, పల్లె పోరు నిర్వహణకు అధికారులు సన్నద్ధమవు తున్నారు. అందులో భాగంగా ఓటరు జాబితా ను సిద్దం చేసి విడుదల చేశారు. ఫిబ్రవరి 1వ తేదితో సర్పంచ్ ల పదవీకాలం ముగిసింది. దీంతో పల్లెల్లో ప్రత్యేక పాలన కొనసాగుతున్న విషయం విదితమే. ఎన్నికల కసరత్తు లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాను వార్డుల వారీగా విభజించారు. జిల్లాల వ్యాప్తంగా వార్డుల వారీగా ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ప్రదర్శించడంతో మిగతా 2లో..

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



-ఇది ప్రజల ప్రభుత్వం

-రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

డోర్నకల్ మండలంలో విస్తృతంగా పర్యటించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

డోర్నకల్ సెప్టెంబర్ 14: మేజర్ న్యూస్ (సూర్య):నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఇది ప్రజల ప్రభుత్వమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో ఉన్న ఆకేరు బ్రిడ్జి వద్ద వరద కారణంగా దెబ్బతిన్న రోడ్లను తిరిగి అందుబాటులోకి తెచ్చెందుకు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించి మరమ్మతు పనులను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం వారిని అన్ని రకాలుగా ఆదుకుంటుందని తమది ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వమని గత పాలకులు చేసిన అవినీతి పారద్రోలెందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.వరదలకు దెబ్బతిన్న విద్యుత్ లైన్లను త్వరితగతిన పునరుద్ధరించాలని మిగతా 2లో..

## జిల్లా సంక్షేమ అధికారి కుర్చీ దక్కేది ఎవరికి..?

జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీల ఉత్కంఠ

బదిలీపై ఖమ్మం వెళ్లిన ములుగు డి డబ్ల్యూ ఓ



2 లో




వర్ధన్నపేట మున్సిపాలిటీలో

## రచ్చ రచ్చ

బిల్లుల విషయంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య రగడ 2 లో

## బర్లకు అడ్డాగా మారిన బడి

పారిశుద్ధ్య లోపంతో పాఠశాల ఆవరణం

కోమటిపల్లి ఉన్నత పాఠశాల ఆవరణంలో బర్లను కట్టేస్తున్న గ్రామస్తులు

మందు సీసాలు,చెత్తా చెదారం, వ్యర్థ పదార్థాలతో పాఠశాల ఆవరణం

2 లో



# జిల్లా సంక్షేమ అధికారి కుర్చీ దక్కేది ఎవరికి..?

### జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీల ఉత్కంఠ

### బదిలీపై ఖమ్మం వెళ్లిన ములుగు డి డబ్ల్యూ ఓ

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 14 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గా పని చేస్తున్న స్వర్ణ లత లెనిన్ బదిలీపై ఖమ్మం వెళ్లారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డర్లు అందుకున్నప్పటికీ ఇంకా రిలీవ్ కాలేదు. అయితే ఇప్పుడు జిల్లా డి డబ్ల్యూ ఓ పోస్ట్ లో ఎవరు చేరుతారనే ఉత్కంఠ జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలలో నెలకొంది. ములుగు జిల్లాలో 640 అంగన్వాడి సెంటర్లు ఉండగా అందులో అంగన్వాడి టీచర్లతో పాటు ఆయా వర్కర్లు 1280 మంది ఉండాల్సి ఉండగా చాలా అంగన్వాడి కేంద్రాలు ఇన్చార్జిలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. బాలింతల సంరక్షణ చిన్న పిల్లల సంరక్షణ తదితరులన్నీ అంగన్వాడీలే నిర్వహిస్తుంటారు. అయితే ములుగు జిల్లాలో ములుగు, తాడువాయి, ఏటూరు నాగారం, వెంకటాపురం నాలుగు ప్రాజెక్టుల్లో నలుగురు సిడిపివోలు విధులు నిర్వహిస్తున్నారు. సీనియార్టీ ప్రాతిపదికన పనిచేస్తున్న సిడిపివోనే డీ డబ్ల్యూ ఓ గా నియమిస్తారా లేక ఇతర జిల్లా నుండి బదిలీపై వస్తారా అనే ఉత్కంఠ నెలకొంది. ఏదిఏమైనా జిల్లా వెల్ఫేర్ అధికారి పోస్ట్ పై ఉన్న డిమాండ్ తో పెద్ద ఎత్తున రాజకీయ ప్రముఖులకు తన పేరు ప్రతిపాదించమని ఒత్తిడి ఎక్కువగా వస్తున్నట్లు సమాచారం. జిల్లా మంత్రి ఆదేశాల మేరకే టీ డబ్ల్యూ ఓ పోస్టు భర్తీ అవుతుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాగా నిజాయితీ, నిబద్ధతతో పని చేసే అధికారికి బాధ్యతలు అప్పగిస్తే జిల్లావ్యాప్తంగా అంగన్వాడీల భవిష్యత్తు ప్రయోజనకరంగా ఉంటుందని వాదనలు వినిపిస్తున్నాయి.

## వర్దన్నపేట మున్సిపాలిటీలో రచ్చ రచ్చ

### బిల్లుల విషయంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య రగడ

వర్దన్నపేట. సెప్టెంబర్14(మేజర్ న్యూస్ సూర్య):బిల్లులు, సమస్యల పరిష్కారం అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య రగడ రాజేసిన ఘటన.ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వర్ధన్నపేట మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు వర్ధన్నపేట మున్సిపాలిటీ ఆఫీసులో గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఆ విషయం చర్చిస్తుండగానే బిల్లుల విషయంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య గొడవ చెలరేగినట్లు సమాచారం ఇద్దరు సభ్యులు పరస్పరం చెప్పులు చూపించుకునే స్థాయి వరకు గొడవ వెళ్లినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ కు, మున్సిపాలిటీలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఉద్యోగికి మధ్య బిల్లుల విషయంలో గొడవ చెలరేగింది. వర్ధన్నపేట మున్సిపాలిటీ భ్రష్టు పట్టడానికి నువ్వే కారణమంటూ సదరు కంప్యూటర్ ఆపరేటర్ పై కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

## మున్సిపల్ చైర్పర్సన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏఎంసి చైర్మన్ రాజిరెడ్డి



పరకాల, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్: పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణను శనివారం నూతనంగా ఎన్నికైన పరకాల వ్యయసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. అనంతరం చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కి స్వీట్లు తినిపించి శాలువ కండువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టి సెల్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ అలీ, యూత్ నాయకులు మచ్చ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



మొదటి పేజీ తరువాయి..

విద్యుత్ఛఅధికారులను ఆదేశించారు.డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి బా. ద్యత నాది ఈ నియోజకవర్గంలో ఆకేరు పెనుఉద్ధృతికి దెబ్బతిన్న రహదా రుల మరమ్మతులు కూడా వెంటనే పూర్తి చేయిస్తానని నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వరద ప్రభావిత గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డీఎస్.జగదీష్ నాయక్, ప్రభుత్వ అధికారులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పల్లె పోరుకు సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి..

పల్లె ఓటర్ల లెక్క తేలింది. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జీపిల్లో వార్డుల వారీగా సిద్ధం చేసిన ముసాయిదా ఓటరు జాబితాను పంచాయతీ అధికారులు శుక్రవారం అన్ని జీపిల నోటిసు బోర్డుల పై ఆయా కార్యదర్శులు పొందుపరిచారు. వీటి పై ఈ నెల 21 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. 28 వరకు వాటిని పరిష్కరించి 29న తుది జాబితా ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు.

### హనుమకొండ జిల్లాలో మహిళ ఓటర్లు అధికం...

హనుమకొండ జిల్లాలో మహిళ ఓటర్లు అధికంగా ఉన్నారు. జిల్లాలో జిపి ఓటర్లు మొత్తం 365828 మంది ఉండగా పురుషులు 1788199, మహిళ ఓటర్లు 187007, ఇతరులు 2 ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉండగా పంచాయతీ పాలకుల నిర్ణయం లోనూ వీరే కీలకం కానున్నారు.

### ఈనెల 29న తుది ఓటరు జాబితా...

ఈనెల 9వ తేదీనే ముసాయిదా జాబితా ప్రకటించాల్సి ఉండగా ఎన్నికల సంఘం అసెంబ్లీ ఓటర్ల జాబితా పంపించడంలో అలస్యం కావడం, పూర్తి స్థాయిలో వార్డుల వారీగా పునర్విభజన జరగకపోవడంతో దాన్ని 13వ తేదికి వాయిదా వేశారు. ఈ మేరకు ఫోటోలతో కూడిన ముసాయిదా ఓటర్ల జాబితాను శుక్రవారం విడుదల చేశారు.ఆయా పంచాయతీల్లోని నోటీసు బోర్డుల పై అందుబాటులో ఉంచారు.

### 21 వరకు అభ్యంతరాలు...

ఓటర్లు జాబితాలనుపరిశీలించి ఏమైనా సందేహాలుంటే ఈ నెల 21 వరకు అభ్యంతరాలను తెలుప వచ్చు. గడువులోగా అందిన వాటిని పరిశీలించి 28 వరకు వాటి పరిష్కరిస్తారు. 29న తుది జాబితా ప్రకటిస్తామని, ఇప్పటి వరకు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోని వారుంటే సంబంధిత బీఎల్ఓ లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చునని, మార్పులు చేర్పులు సైతం చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు.

# బర్లకు అడ్డాగా మారిన బడి

### పారిశుధ్ద్య లోపంతో పాఠశాల ఆవరణం

### కోమటిపల్లి ఉన్నత పాఠశాల ఆవరణంలో బర్లను కట్టేస్తున్న గ్రామస్తులు

### మందు సీసాలు,చెత్తా చెదారం,వ్యర్థ పదార్థాలతో పాఠశాల ఆవరణం



ఇనుగుర్తి, సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్(సూర్య): ఇనుగుర్తి మండలంలోని కొమటిపల్లి గ్రామానికి చెందిన ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణంలో గత కొద్ది రోజులుగా బర్లను కట్టేస్తూ బర్లకు అడ్డాగా మార్చిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాలలోకి వెలితే ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో బర్లను కట్టెస్తూ విద్యార్థులకు ఇబ్బందులను కలిగిస్తున్నారు.పచ్చదనం పరిశుభ్రతలో అందరి కంటే ముందు ఉండే ఉపాధ్యాయులే... గ్రామానికి సంబంధించిన కొంతమంది బర్లను పాఠశాల ఆవరణంలో కట్టేస్తున్నా కూడా ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### మినీ డంపింగ్ యార్డ్ గా మారిన పాఠశాల ఆవరణం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమాలతో నిత్యం గ్రామాలలో పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తుంటే మరోవైపు కొమటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో చెత్త చెదారం కాకుండా వ్యర్థ పదార్థాలు,మందు సీసాలు పడేస్తూ మినీ డంపింగ్ యార్డ్ తయారు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వీటికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### బాల హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో

# మహా అన్నదానం

### మండపాల వద్ద కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమాలు



గణపురం సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకొని గణపతి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శనివారం వడ్డెర కాలనీలోని బాల హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద రిటైర్డ్ ఉపాధ్యాయులు బోనాల రాజమౌళి ఉమారాణి దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నారగాని దేవేందర్ గౌడ్, దూడపాక శోభా శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేపాక రాజేందర్, ఓరుగంటి కృష్ణ గౌడ్, బోయిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మహాత్మ జ్యోతి బా పూలే విద్యార్థులు



నర్సంపేట సెప్టెంబరు 14 మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 10 న హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన అండర్ 12,14 సంవత్సరాల బాలికల విభాగంలో నర్సంపేటలోని మహాత్మ జ్యోతి బాపులే స్కూల్ విద్యార్థులు పరుగు పందెంలో వర్షిత, సహస్ర,నయానిక ,అక్షర లు గోల్ మెడల్ సాధించారు..షాట్ పుట్ విభాగంలో రక్షిత, లేఖ సిల్వర్ మెడల్ సాధించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు ఈనెల 18,19వ తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ మంగా తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ మంగా, పిఈటి శిరీష, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సిద్ధార్థలో ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట సెప్టెంబర్ 14 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో హిందీ భాషా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ హిందీ భాష పై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలన్నారు.దేశ ఐక్యతను చాటడానికి హిందీ భాష ఎంతో దోహదం చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు హిందీ భాష పై సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, హిందీ ఉపాధ్యాయులు బొనగాల రమేష్, మాడుగుల కుమారస్వామి, ముదురు పద్మ, జక్కుల జగదీశ్వర్, వల్ల వేణు, కొండపర్తి కృష్ణమోహన్, మేడి రమేష్ గౌడ్, దామెర గణేష్, రాజు, విష్ణు, కోటేశ్వర్, రమేష్ , కళ్యాణ్, జున్నుతుల కవిత, రోజా రాణి, సృజన, స్వప్న, స్రవంతి, దివ్య జ్యోతి, గీత, శైలజ, సునీత, రోజా, సంధ్య, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16 నుండి తెలంగాణ ఫోరం ఉద్యమకారుల యాత్ర



భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 16 నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జన చైతన్య యాత్ర నిర్వహించనున్న ట్లు నిర్వాహకులు తెలిపారు. 16వ తేదీ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) ఆధ్వర్యంలో జరుగు జన చైతన్య యాత్ర కు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ,మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుజ్యోతి రెడ్డి లు హాజరుకానున్నారని తెలిపారు. తెలంగాణ మలి దశ ఉద్యమకారులు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, జోగుల సమ్మయ్య తెలంగాణ ఉద్యమకారులు,జిల్లా ఉపాధ్యక్షు బోయిని రాజయ్య యాదవ్ ఎండి బాబర్ పాషా, దొంగల రాజేందర్ , పున్నం రవి, చికుర్తి దేవేందర్ ,సత్యనారాయణ సట్ల , పెంట సదానందం యాదవ్ పొలవేని అశోక్ యాదవ్, చికుర్తి భానుమూర్తి, జాగరి అజయ్ యాదవ్ మదన్ మోహన్, తాత సంపత్, అటెం శంకర్ మహిళా ఉద్యమ కారులు రాజేశ్వరి , శారద , తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఎస్ఐని కలిసిన బిఆర్ఎస్ నాయకులు




చెన్నారావుపేట సెప్టెంబర్ 14 (సూర్య మేజర్ న్యూస్): ఇటీవల నూతనంగా చెన్నారావుపేట ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ రెడ్డిని లింగాపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం పోలీస్ స్టేషన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగాపురం గ్రామ మాజీ ఎంపిటిసి పసునూటి రమేష్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సురేష్, మాజీ వార్డు సభ్యుడు అజ్మీర శ్రీను, బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి నామోజు భాస్కర్, గన్నవరం చిరంజీవి, ఓరుగంటి రమేష్, మూగల కమలాకర్, అజ్మీర శివ, మచ్చిక చిన్న కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా14 సంవత్సరాల గణపతి నవరాత్రులు

### నవరాత్రులలో అన్నప్రసాదవితరణ చేసిన చిర్ర దంపతులు



నెల్లికుదురుసెప్టెంబర్ 14మేజర్ న్యూస్(సూర్య): మండలంలోనినైనాల గ్రామంలోసూపర్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో14 సంవత్సరాలగణపతి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతూ వస్తు న్నాయని చిర్ర శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారంసూపర్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినగణపతి నవరాత్రులలో భాగంగాఆకుల వెంకన్న శ్యామల దంపతులు విగ్రహన్నిబహూకరించగా,చిర్ర శ్రీనివాస్ విజయనిర్మల దంపతులు వేద పండితులు కపిలవాయి నాచి వేదమంత్రచరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి,మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూగణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏడాదిఎంతో వైభవంగా నిర్వహిస్తున్న యూత్ సభ్యులకుశుభాకాంక్షలు తెలిపారు.గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏడాదిఇదేవిధంగా విజయవంతంగా కొనసాగాలని ఆ గణపతిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యాసం రమేష్,దండంపెల్లి వెంకట సాయిలు,బత్తిని అజయ్,ఆకుల సాయమల్లు,తోట రమేష్,నారాబోయిన మల్లయ్య,గుట్టయ్య, మాదర బోయిన మధు,వెంకన్న,చిర్ర భగత్,యూత్ సభ్యులు ఆకులగణేష్, నరేష్, యాకేష్, యాకన్న, నన్నేబోయినయాకన్న, దండంపెల్లి శ్యామ్ ,చెడుపాక యాకయ్య,నారబోయిన సురేష్, పుట్టసంతోష్,సాయి, కేతరాజు అఖిల్, పెరుమాండ్ల మహేందర్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన పోలీస్, డాక్టర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

### జిల్లా పోలీస్ టీం వర్సెస్ డాక్టర్స్ టీంల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా లోని స్థానిక ఎన్టీఆర్ మైదానంలో శనివారం పోలీస్ వర్సెస్ డాక్టర్స్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ప్రారంభించారు. టాస్ గెలిచిన పోలీస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు.మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్ణీత 15 ఓవర్లకు 5 వికెట్స్ కోల్పోయి 125 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన డాక్టర్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 9 వికెట్స్ ను కోల్పోయి 77 పరుగులు చేయడం తో పోలీస్ జట్టు విజయం సాధించింది.



## ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట సెప్టెంబర్ 14 (సూర్య మేజర్ న్యూస్): హిందీ భాష దినోత్సవ వేడుకలను మండలంలోని పాపయ్యపేట, జల్లి జిల్లా పరిషత్ పాఠశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపన్యాస, సంస్కృతిక, క్విజ్, నాటికలు, పాటల పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. అనంతరం హిందీ భాషా ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళ, ప్రభాకర్ రావు, హిందీ ఉపాధ్యాయులు శైలజ, బిక్షపతి, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, కుమారస్వామి, కృష్ణమూర్తి, శాంతమేరి, హరి, శ్రీను, నరసింహ రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం

### ఆటో యూనియన్ అధ్యక్షుడిగా జీడీ రాజు

### ఉపాధ్యక్షులుగా గజ్జెల రాజశేఖర్



తాడ్వాయి సెప్టెంబర్ 14మేజర్ న్యూస్ సూర్య: ఆటో యూనియన్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జీడి రాజు, అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ అన్నారు. శనివారం నూతన ఆటో యూనియన్ ఎన్నుకున్నారు.మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆటో యూనియన్ డ్రైవర్లు,ఓనర్లు ఏకగ్రీవంగా అధ్యక్షునిగా జీడీ రాజు, ఉపాధ్యక్షులుగా గజ్జల రాజశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యదర్శిగా నల్ల మొక్క శ్రీను,ప్రధాన కార్యదర్శిగా గజ్జల సంపత్, కోశాధికారీగా కర్ణాలా నారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి మహేష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన జీడీ రాజు మాట్లాడుతూ నాపై నమ్మకం తో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు డ్రైవర్లకు ఓనర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఏలాంటి సమస్య వచ్చిన ముందుగా ఉండి పరిస్కరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడారం సమ్మక్క సారలమ్మ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు భూక్యా శ్యామ్,సీనియర్ డ్రైవర్లు రాదారపు కిరణ్,గజ్జెల రాజేందర్, పూనెం హరీష్, చర్ప కిరణ్,సభ్యులు గజ్జెల నరేష్, కారెంగుల నరేష్ , నాగేష్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## భర్త పదవి విరమణకు ఏర్పాట్లు భార్య మృతితో విషాదచాయలు

### నివాళులు అర్పించిన యూటిఎఫ్ మండల కమిటీ



డోర్నకల్ సెప్టెంబర్ 14: మేజర్ న్యూస్ (సూర్య) తను ఒకటి తలిస్తే దైవం మరోకటి తరలించినట్లు మండల పరిధిలోని ఉపాధ్యాయుడు పదవీ విరమణ కోసం ఏర్పాట్లు చేసుకుంటే విధి మరో లాగ ప్రవర్తించింది వివరాల్లోకి వెళితే పెరుమళ్ళసంకీసా గ్రామానికి చెందిన తుమ్మ.వెంకటప్పయ్య స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది కురవి మండలం బలపాల గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.ఈనెల 29న పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించు కోవాలని వారి సతీమణితో కలిసి అన్ని పనులను పూర్తి చేసుకున్నారు.కానీ విధి మరోలా వెక్కిరించింది వారి సంతోషం నిలువలేక పోయింది.ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.వారి సతీమణి వెంకటరమణ హఠాత్తుగా గుండెపోటుతో మరణించడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి గతకొన్ని సంవత్సరా లుగా టీఎస్ యుటిఎఫ్ సభ్యులుగా ఉంటూ సేవలందించిన సీనియర్ నాయకులు తుమ్మ వెంకటప్పయ్య కుటుంబాన్ని పరామర్శించి శనివారం అతని సతీమణి వెంకటరమణకు టీఎస్ యుటిఎఫ్ డోర్నకల్ మండల శాఖ తరపున ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లోజిల్లా నాయకులు నామ వెంకటేశ్వర్లు,వివేక్ మండల అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రధానకార్యదర్శి శివప్రసాద్ సీనియర్ నాయకులు సోమనబోయిన.శ్రీను,సాహెబ్ అలీ కాసు.మారెడ్డి,అమీన్ నిజామియా,లక్ష్మీప్రసాద్ రాములు ,సత్యనారాయణ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల విద్యకు పునాది

### ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత



మరిపెడ,సెప్టెంబర్ 14,మేజర్ న్యూస్(సూర్య):చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్యకు పునాదులుగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత అన్నారు. శనివారం మరిపెడ మండలం తాళ్ల ఉకల్ సెక్టార్ పరిధిలో వెంకంపాడు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన కవిత మాట్లాడుతూ గర్భిణీలు చిన్నపిల్లలు పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని లేకుంటే రక్తహీనత జబ్బులు వస్తాయని ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పప్పు ఆకుకూరలు,కోడిగుడ్లు, పిండి,పాలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి గర్భిణీ అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాన్ని పొందాలన్నారు.చిన్న పిల్లలకు ఆట వస్తువులు,పాటలతో పాటు,బాల్య జీవితంలో విద్యను అభ్యసిస్తున్న కేంద్రాలుగా అంగన్వాడీలే ముందున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తప్పెట్ల స్వర్ణ,రోజా, విజయలక్ష్మి,రేణుక,సవిత, గర్భిణీ స్త్రీలు,తదితరులు ఉన్నారు.

## బిసి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నిక



ఖానాపూరం సెప్టెంబర్ 14,సూర్య మేజర్ న్యూస్: ఖానాపూరం మండల అశోక్ నగర్ గ్రామానికి చెందిన నీలారపు నరేందర్ ని జాతీయ బిసి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్ను కోవడం జరిగింది. దీనిని జాతీయ బీసీ సంఘం అధ్య క్షుడు జాతీయ ఆర్ కృష్ణయ్య నియమక పత్రం అందజే యడం జరిగింది .దీనికి నా వంతు కృషి చేస్తానని బిసి కులాల ఆర్థిక సామాజిక రాజకీయ పురోఅభివృద్ధి నా వంతు కృషి చేస్తునని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్యామ్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఇంచార్జి సోల్తీ సారయ్య గౌడ్, నర్సంపేట సభ్యులు సంబరతి మల్లేశం పాల్గొన్నారు.

## భక్తి చాటుకుంటున్న రాజకీయ నేత జాటోత్ హరిచంద్

### -గణనాథుడికి సొంత ఖర్చులతో శాశ్వత మండపాన్ని ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ అరుణ-హరిచంద్

### విజయవంతమైన మహా అన్నదాన కార్యక్రమం

### రైతు నుండి జిల్లా స్థాయి రాజకీయ నేతగా ఎదిగిన హరిచంద్

ఇనుగుర్తి, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద ఏర్పాటుచేసిన గణనాథుడికి మాజీ సర్పంచ్ జాటోత్ అరుణ-హరిచంద్ తన సొంత ఖర్చులతో శాశ్వత మండపాన్ని ఏర్పాటు చేశారు.అంతేగాక శనివారం సుమారు 1000 మందికి పైగా భక్తులకు సరిపడ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తన దైవభక్తిని చాటుకున్నాడు.ఈ సందర్భంగా జాటోత్ హరిచంద్ మాట్లాడుతూ అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనదని,ఏది లోపించినా బ్రతకగలం కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం అని దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు చెప్తారని,మనిషి ఆశకు అంతులేదు అదుపు అంతకన్నా ఉండదు,ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుందని,కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారని,ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్న వారిని మనం సంతృప్తిపరచలేకపోవచ్చు కాని అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్న వారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చు అని అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావించి చేసేవారు కూడా ఉన్నారని ఆకలి గొని ఉన్నవారికి



అన్నదానం చేయలేక పోయిన అన్నం పెట్టే ఇంటినైనా చూపించమని పెద్దలు చెప్తారని,అన్న దానం చేయడంలో ఏ మాత్రం పక్షపాత వైఖరిగాని పరతమ భేద వైఖరి అస్సలు ఉండ కూడదు, చూపకూడదని అన్నారు.ఇనుగుర్తి మండలంలోని చీన్యా తండాకు చెందిన హరిచంద్ నాయక్ తనకంటు ఒక గుర్తింపును సంపాదించున్నారు.సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన జాటోత్ హరిచంద్ నాయక్ 2003లో ఎల్ఐసి డివిజనల్ మేనేజర్ క్లబ్ సభ్యుడిగా,2006లో ఇనుగుర్తి 9వ వార్డ్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.2009 కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేగా తిరిగి 2014లో రెండవ సారి స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేసి పరాజయం పొందారు.అంతేగాక 2019లో సొంత గ్రామం అయిన చీన్యా తండాలో టిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ గా జాటోత్ అరుణ-హరిచంద్ ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామ అభివృద్ధికి దోహద పడుతూ నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా సేవకై నిరంతరం కృషి చేస్తున్నారు.నూతనంగా ఏర్పాటైన ఇనుగుర్తి మండలానికి రిజర్వేషన్ అనుకులిస్తే జడ్పీటిసి బరిలో దిగి పోటీచేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

## గోవింద నామస్మరణతో మారుమోగిన శ్వేతార్క ఆలయము

### ఘనంగా ప్రారంభమైన ఏకాహము



కాజీపేట సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పట్టణంలో హనంకొండ లోని కాజీపేట లో గల స్వయంభు శ్రీ శ్వేతార్క మూలగణపతి దేవాలయ దివ్య క్షేత్రం లో జరుగు తున్న టువంటి 2024 గణపతి నవరాత్రి కల్యాణ మహోత్సవాలలో భాగంగా శనివారం ఆలయంలో శ్వేతార్క గణప తికి విశ్వక్సేనారాధన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గిరిధర స్వామి ఆధ్వర్యంలో 108 మంది భక్తులు విష్ణు సహస్రనామ పారా యణం, గోవింద నామములు, హను మాన్ చాలీసా పారాయణం నిర్వహిం చారు. 108 మంది భక్తులు చదివిన గోవింద నామాలతో ఆలయమంతా మారుమోగింది. అనంతరం ఆలయ దీక్షా గురు స్వామి దేవుళ్ళపల్లి సదానందం నేతృత్వంలో దీక్షా స్వాములు ఏకాహమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ వైదిక నిర్వాహకులు రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ 24 గంటల పాటు గణపతి నామ సంకీర్తన ఉంటుందని కలియుగంలో నామస్మరణ వల్లనే ముక్తి లభిస్తుందని భక్తులు దీక్షా స్వాములు ఈ నామ సంకీర్తనలో పాల్గొనడం వలన స్వామివారి సంపూర్ణ అనుగ్రహం తపోఫలం లభిస్తుందని తెలిపారు. జోషి మల్లికార్జున శర్మ, బెజవాడ అనంత చార్యుల ఆధ్వర్యంలో సుదర్శన హోమ కార్యక్రమం నిర్వహించారు. హోమానంతరం భక్తులకు ఆలయంలోని అన్నపూర్ణ భవనంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్, సునంద, ఉమారాణి, కల్పన, అరుణ, రాజిరెడ్డి, రాజేష్ స్వామి, హర్ష స్వామి, కళ్యాణ్ గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కెల్ల అన్నదానం మహా గొప్పది

### ఎస్ఐ ప్రమోద్ కుమార్



శాయంపేట, సెప్టెంబర్ 14,(సూర్య న్యూస్ ) : గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని చౌరస్తాలోని గణేష్ మండపం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మరియు ఎస్ బి ఐ కాలనీలో బాసాని పద్మ, జయ ప్రకాష్ దంపతులచే ఏర్పాటు చేసిన మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ఎస్సై ప్రమోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్న ప్రసాద ( అన్నదానం ) వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా గొప్పదని అన్నారు. నిమజ్జన కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లకు తావు లేకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించి,ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా చూస్తామన్నారు. నిమజ్జన బాధ్యతను నిర్వాహకుడా చూసుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఎస్సై ప్రమోద్ కుమార్ ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సామల రవీందర్, బాసాని రమేష్, సంతోష్,గన్ను వేణు, కుసుమ వెంకటకృష్ణ, మార్త సుమన్, బాసాని భాస్కర్, దాసరి సదానందం, మామిడి ప్రమోద్, పరకాల దేవేందర్, వనం రమేష్,కందగట్ల సంతోష్, శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల ప్రారంభోత్సవాలకు

# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, సెప్టెంబర్ 14 ,మేజర్ న్యూస్: ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాలల ప్రారంభోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు అధికారు ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలోని పాకాల రోడ్డు లో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలను ఈనెల 17న ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రెవిన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా రానున్నారని తెలిపారు. 50 మంది వైద్య విద్యార్థులకు సరిపడే





విధంగా ప్రొఫెసర్లను ఇతర సిబ్బంది నియమించడం జరిగిందని, జిల్లా ఆసుపత్రికి అనుగుణంగా పరికరాలు వైద్యులను నియమించడం దాదాపు పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఎనిమిది నూతన వైద్యశాలలో నర్సంపేట ఆసుపత్రికి కళాశాలకు మాత్రమే అవకాశం వచ్చిందని ఎమ్మెల్యే మాధవరెడ్డి చెప్పారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రారంభోత్సవ ఏర్పాట్లకు నియమించిన అధికారులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయబోయే ఇందిరా మహిళ శక్తి కాంటీన్ ను కలెక్టర్, ఎమ్మెల్యే లు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో కలెక్టర్, ఎమ్మెల్యే లు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, ఆర్డీవో కృష్ణవేణి,డీసీపీ రవీందర్, డిఎమ్అండ్ హెచ్ఓ వెంకటరమణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదనరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, డాక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అన్నదానం.... మహాదానం...

### గణపతి నవరాత్రుల్లో భాగంగా అన్నదానం నిర్వహించిన నిర్వాహకులు

మొగుళ్ల పల్లి సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో అన్నదాన ప్రసాదం కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో , గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీ నిర్వాహకులు శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని సాంబమూర్తి దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన గణపతి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానం చేపట్టారు. మండల కేంద్రాల్లోని ఏలేటి వాడ, ఇస్సిపేట



గ్రామంలోని ఏడవ వార్డు లో కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో క్యాత రాజు రమేష్, ఎరుకల రఘుపతి, ఆదిరెడ్డి, యారా బాల్రెడ్డి, సంపత్, యా రా స్వామి, తిరుపతి, పెండ్లి నాగరాజ్, నాగిరెడ్డి రాజు, ఏలేటి రాజిరెడ్డి, కమిటీ సభ్యులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సిపి అంబర్ కిషోర్ ఝా

### భక్తులు ఇబ్బందులు ఎదుర్కోరాదు

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14 (మేజర్ న్యూస్); జనగామ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి గణనాథుని ప్రతిమలను నిమజ్జనం చేసేందుకై ఉపయోగించే నెల్లుట్ల చెరువును సిపి అంబర్ కిశోర్ ఝ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు సహకారం అందించాలని కోరారు. ఒకేసారి గుంపులుగా రాకుండా ఒక్కరొక్కరుగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనేలా సిబ్బంది





ఏర్పాట్లు చేసుకోవాలని ,నిమజ్జనం జరిగే ప్రాంతంలో క్రేన్ లను అందుబాటులో ఉంచడంతోపాటు, విద్యుత్ ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం, తెప్పలను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకై పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. సిపి వెంట వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, జనగామ ఏసిపి పార్థసారథి, నీటిపారుదల శాఖ, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

# 17న నర్సంపేటకు రానున్న మంత్రులు



### జిల్లా వైద్యశాల, మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం చేయనున్న వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణం శివారులో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాల ఈనెల 17న ప్రారంభించడానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి తో కలిసి నిర్మాణం పూర్తయిన ఆసుపత్రి కళాశాల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ 50 మంది వైద్య విద్యార్థులకు సరిపడే విధంగా ప్రొఫెసర్లను,అసోసియేట్ ప్రొఫెసర్లు,వైద్యాధికారులు, ఇతర సిబ్బంది నియమించడం జరిగిందని, జిల్లా ఆసుపత్రికి అనుగుణంగా పరికరాలు వైద్యులను నియమించడం దాదాపు పూర్తయిందని, భవన నిర్మాణాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఎనిమిది నూతన కళాశాల ,వైద్యశాలలో నర్సంపేట ఆసుపత్రికి కళాశాలకు మాత్రమే అవకాశం వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మోహన్ దాస్,ఆర్డీవో కృష్ణవేణి,ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,టౌన్ సీఐ రమణమూర్తి, ఎస్ ఐ అరుణ్ కుమార్,సంబంధిత డాక్టర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీసు అధికారులు ,ఇంజనీరింగ్ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

**హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి**

ఈ నెల 17 న పట్టణంలోని జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రుల పర్యటన సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణ లో హెలిప్యాడ్ స్థలాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం పరిశీలించారు.





# కేసముద్రం మండలాన్ని మున్సిపాలిటీగా చేయవద్దు

### నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్

కేసముద్రం సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలమును మున్సిపాలిటీ గా ఏర్పాటుచేసే ఆలోచనను జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు విరమించుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు.శనివారం కేసముద్రం మండల కేంద్రం లో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. గత కొద్ది నెలలుగా మండల కేంద్రంలోని ప్రజలందరూ కేసముద్రం మండలాన్ని అతి త్వరలో మున్సిపాలిటీ గా ఏర్పాటు చేయబోతు న్నారని అంటూ స్థానికంగా చర్చించుకుంటున్నారని అన్నారు.అదేవిధంగా కేసముద్రం మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలందరూ నిరుపేద మధ్యతరగతి వర్గానికి చెందిన వారేనని, కేసముద్రం స్టేషన్ తో పాటు కొన్ని గ్రామపంచాయతీ లను కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తే దినసరి కూలీ పనులు చేస్తూ ఉపాధి పొందే 60 శాతం ప్రజలకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించకుండా పోయే ప్రమాదం వున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దీని వల్ల వారి జీవన ప్రమాణాలు దెబ్బతినే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కేసముద్రం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తే రైతులు వ్యవసాయం చేయడం కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారే పరిస్థితిని ప్రజా ప్రభుత్వం తీసుకురావద్దని ఆయన కోరారు.అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కేసముద్రం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా చేసే ఆలోచనను విరమించుకొని మండల కేంద్రంగానే కొనసాగించాలని అన్నారు. మున్సిపాలిటీగా మారితే కొందరు రాజకీయ స్వార్థపరులకే లబ్ది చేకూరుతుంది తప్ప రెక్కాడితే డొక్కాడని నిరుపేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రతి గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగిన తర్వాతనే మున్సిపాలిటీ అంశంపై అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయం తీసుకోవాలని విష్ణువర్ధన్ ప్రజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## వరద బాధితులకు అండగా

### మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్

### బాధితులకు బియ్యం పంపిణీ



కేసముద్రం,సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో వరద ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ దంపతులు అండగా నిలుస్తున్నారు. శనివారం స్థానిక రామ మందిరం వీధి,పాత బజార్ లోని వరద బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ మాట్లాడుతూ.. కేసముద్రం స్టేషన్ లోని వరద బాధిత కుటుంబాల కు స్థానిక ప్రజా ప్రతినిధులు,మండల తహసీల్దార్, ఎస్ ఐ చేతుల మీదుగా ఇప్పటివరకు సుమారు 400 కుటుంబాలకు సుమారు 150 క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా ఇంకా కొంతమంది వరద బాధితులు మిగిలి ఉన్నారని,వారి వివరాలను సేకరించి వారికి సైతం బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆగే మంజుల వెంకన్న,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సుధాకర్,తరాల వెంకన్న , దొనకొండ లలిత, గుంజ సంతోష్,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మిట్ట గడుపుల జలేందర్, నజీర్, రాథోడ్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల కమిటీలలో మాలలకు అన్యాయం

### తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు- తుప్పరి రంజిత్ కుమార్



గీసుగొండ సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలుకోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీ వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తుప్పరి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ పేరుతో కమిటీ వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. మంత్రుల కమిటీతో మాల మాల ఉప కులాలకు ఏమాత్రం న్యాయం జరగదని, ఏ ఒక్క మాల మంత్రి లేకుండా కమిటి ఎలా నియమిస్తారని ప్రశ్నించారు.మంత్రుల కమిటి రద్దుచేసి,సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎస్సీల జనాభా లెక్కలు సేకరించాలని, రేవంత్ రెడ్డి ఇలాగే మొండిగా నిర్ణయాలు తీసుకుంటే గతంలో చంద్రబాబుకు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని హెచ్చరించారు.

## కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు యమగాని కి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శ



కేసముద్రం,సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న తండ్రి యమగాని జానయ్య మృతిచెందగా విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ జానయ్య మృతి పట్ల చింతిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మృతుని కుటుంబానికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, మోడం రాజు, గాజుల రవి,పుట్ట ప్రభాకర్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాస సంబరాలు

## చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

### ప్రధానోపాధ్యాయురాలు శౌరీలు

చెన్నారావుపేట సెప్టెంబర్ 14 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని తిమ్మరాయిన్ పహాడ్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు అరుణ, మేరీ రాజ్యం ఆధ్వర్యంలో పోషణ మాస సంబరాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యాండ్ వాష్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శౌరీలు మాట్లాడుతూ గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే బిడ్డ కూడా ఆరోగ్యంగా జన్మిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత ఎంతో ఉండాలని ఆహార అలవాట్లను మార్చుకోవాలని తల్లులకు సూచించారు. ప్రతి గర్భిణీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్, క్యాల్షియం మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. 6 నెలలు పూర్తయిన వెంటనే అదనపు ఆహారం మొదలు పెట్టాలని ఈ క్రమంలో పరిశుభ్రతలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.3 సంవత్సరాలు పూర్తయిన వెంటనే పూర్వ ప్రాథమిక విద్యలో నమోదు చేయించాలని



పిల్లలకు ఆటపాటలతో అందించే విద్య ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు రజిత, అనిత, ఆయమ్మ ఉమాదేవి, తల్లులు, పిల్లలు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులను సన్మానించిన సిపిఐ నాయకులు

పరకాల రూరల్ సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాల సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను సిపిఐ నాయకులు సన్మానించారు. శనివారం నడికుడ మండలం కౌకొండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నాటి స్వాతంత్ర సమరయోధులను వారోత్సవాల సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ నైజాం రజాకార్ల అరాచకాల నుండి భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతోమంది నెలకొరిగారని, నాటి ఆనవాళ్ళు గ్రామ గ్రామాన ఉన్నాయని అన్నారు. అంతటి ఘన చరిత్ర గల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన



అవసరం ఉందన్నారు. నాటి పోరాట స్పూర్తిని తీసుకొని అంతరాలు లేని సమాజం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఇల్లందుల రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొట్టెపాక రవి, మాజీ సర్పంచి బొంబాయి లచ్చమ్మ, రవి, మహేందర్, మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరకర మాటలు మాట్లాడిన పాడి కౌశిక్ రెడ్డికి

# చెప్పు చీపుర్లతో స్వాగతం పలకండి: సారంపెల్లి శ్రీనివాస్ రెడ్డి





కాజీపేట సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) యూత్ కాంగ్రెస్ కాజీపేట మండల అధ్యక్షులు సారంపేల్లి శ్రీనివాసరెడ్డి కాజీపేటలోని మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో టీఆర్ఎస్ నాయకులకు అధికారం పోయాక పిచ్చెక్కి మాట్లాడుతున్నారు. ఒక గౌరవ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలు తెలంగాణ సభ్య సమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన మాటలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనటువంటి గౌరవ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు గాంధీ మీద చేసిన వాక్యాలు, నిజంగా పదిమంది ఎమ్మెల్యేలు చీరలు కట్టుకో వాలి, గాజులు వేసుకోవాలి అని మాట్లాడిన భాషను చూస్తుంటే ఇవ్వాళ రాజ్యాంగాన్ని ఉల్లంఘించే విధంగా పాడి కౌశిక్ రెడ్డి అది నీ నోరా! తాటి మట్టా అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. దీనిమీద గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంకటేష్ స్పందించాలని అన్నారు. కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఆందోళ్లు అని చెప్పి, సెటిలర్స్ అని చెప్పి ఇయ్యాల హైదరాబాదులో వివిధ కులాలు, వివిధ మతాలు, ప్రాంతాల నుంచి వచ్చి హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న జాతులను, సంస్క ృతులకు భిన్నంగా ఉన్నటువంటి హైదరాబాదులో. మరి, ఆంధ్రవాళ్ళు అని చెప్పే మాట్లాడడం సిగ్గుచేటు. గతంలో ఆంధ్రవాళ్ళు ఓట్లతోనే అధికారంలోకి వచ్చిన మీరు మీ ప్రభుత్వం ఆంధ్రా వాళ్లకు కాంట్రాక్టులు ఇచ్చి ఆంధ్రావాలా దగ్గర నుంచి మామూలు తీసుకొని అన్ని విధాలుగా వాళ్లను వాడుకొని నేడు ఆంధ్రావాళ్లు అని మాట్లాడటం నీకు సిగ్గ ఉందా కౌశిక్ వెళ్లి అనే నేను అనుకున్నాను. ఇయ్యాల ఒక రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలతోని ఎన్నుకోబడినటువంటి ఎమ్మెల్యేను చీరలు కట్టుకో, గాజులు వేసుకో అనడం సిగ్గుచేటు. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాతీరాలి. దీని మరీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్రంగా ఖండించి మీ పార్టీ నుండి కౌశక్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలి. దీనికి మాజీ మంత్రి హరీష్ రావు మరి ఆరడుగులైన ఉంటాడు, ఆయనకి ఎక్కడ దీమాక్ పనిచేస్తుందో దానికి వత్తాసు పలుకుతాడు. గతంలో ఎమ్మెల్యేలను సంతలో పశువులను కొన్నట్టు చరిత్ర మీద హైదరాబాదులో ఆందోళ్ల ఓట్లుతోని గెలిచి, ఇవాళ్ల వాళ్లనే కిందపరిచే విధంగా మాట్లాడటం సరికాదు, సిగ్గుచేటు ఇప్పటికైనా తెలంగాణ సమాజానికి కౌశిక్ రెడ్డి అన్న మాటలను వెంటనే ఉపసంహరించుకోనీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి, లేకపోతే గ్రామాలలో మిమ్మల్ని చీపురు కట్టలతో కొడతారు. హైదరాబాదులో మిమ్మల్ని ఎక్కడ తిరగనియ్యరు, పాడి కౌశికి రెడ్డికి మతి పోయి మాట్లాడుతున్నాడు. నోరు నెత్తిన పెట్టుకొని మహిళలంటే గౌరవం లేదు, ఒక రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనటువంటి మహిళా శాసనసభ్యులు అంటే గౌరవం లేదు. ఈ రకంగా నోరు పారేసుకుంటే నేనే పెద్ద లీడర్ అని అనుకుంటున్నాడు. కానీ, ఇయ్యాల తెలంగాణ ప్రజలు చీ కొడుతున్న సంగతి ఒకసారి గుర్తు కౌశికి రెడ్డి, నీకు ఏమన్నా సిగ్గు శరం ఉంటే తెలంగాణ సమాజానికి గౌరవ ఎమ్మెల్యే ల పట్ల మాట్లాడిన మాటలను ఉపసంహరించుకోని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలే, లేకపోతే మొన్న అసెంబ్లీ ఎలక్షన్లో ప్రజలను బెదిరించి గెలిచావు, ఆ పదవిని కాపాడుకో లేదంటే మిమ్మల్ని తెలంగాణ ప్రజలు చీ.. కొడతారు. మీ నియోజకవర్గంలోని ప్రజలందరూ చెప్పుతో కొడతారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలే, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలే, అని మేము డిమాండ్ చేస్తున్నావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు నీలం రజిని వేణు యాదవ్, 46వ డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎడబోయిన ప్రభాకర్, 45వ డివిజన్ అధ్యక్షులు పట్ల సదానందం గౌడ్, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాస్కుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు భోగి కృష్ణ, సీనియర్ నాయకులు కంచనపల్లి వెంకటయ్య, దండిగం సదానందం, రజిని రెడ్డి, బస్క సాంబరాజు, ఎడబోయిన రాజు యాదవ్, రాంపేట గ్రామ శాఖ అధ్యక్షులు ధారబోయిన రాజు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

### ఆర్థిక సహాయంగా బియ్యం పంపిణీ

చెన్నారావుపేట సెప్టెంబర్ 14(సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన పటాన్ చిన్న మదార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ లు బండారి సత్యం, ననుమాస కర్ణాకర్, మండల నాయకులు పోలెపల్లి బిక్షపతి, శంకేసి రంజిత్, మంచిక సదానందం, సుంకరి రాజు, సుంకరి సదయ్య, పటాన్ యాకూబ్, సయ్యద్ యాకుబ్, పాషా, షఫీ, అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఏచూరి సీతారాం మరణం సిపిఐ(ఎం)కు తీరని లోటు



ఇనుగుర్తి, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): సీనియర్ కమ్యూనిస్టు యోధుడు,సిపిఐ(ఎం) ఐదవ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏచూరి సీతారాం తుది శ్వాస విడవడంతో పార్టీ కార్యకర్తలు,అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఇనుగుర్తి మండలానికి చెందిన సిపిఐ(ఎం) నాయకులు,కార్యకర్తలు కలిసి గ్రామ కార్యదర్శి ఆవుల వెంకన్న ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కావటి నరసయ్య మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన ఇండియా కూటమిలో ప్రధాన పాత్ర పోషించి పలు పార్టీలను ఏకతాటిపై తీసుకొచ్చాడని అలాంటి కామ్రేడ్ ఏచూరి సీతారాం మరణం కార్యకర్తలకు,సిపిఐ(ఎం) పార్టీకి తీరనిలోటని అన్నారు.ఈ కార్యక్రమంలో గంజి సంజీవరెడ్డి,కాంచన బోయిన వెంకన్న,తోట యాకమ్మ,ఎస్కే అమీర్,ఆవుల ఉప్పలయ్య,గంజి కృష్ణారెడ్డి,సుంకరి జెన్నయ్య,బూర రాజు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## వరిపంట రోగాలబారి నుండి నివారణ

### మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్



ఖానాపూరం సెప్టెంబర్ 14,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలోని గతఐదు రోజుల క్రితం ఎడతెరిపిలేని వర్షాలు పడిన కారణంగా వరి పంట కి బ్యాక్టీరియా ఆకు ఎండుతెగులు ఇతర శిలీంద్ర కారక రోగాలు ఆశించు మరియు వ్యాపించు అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వర్షాలు పడడం ఆగిపోయినవి, కావున వెంటనే ముందస్తు జాగ్రత్తగా తెగుళ్ల వ్యాప్తిని అరికట్టుటకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు+ప్లాంటోమైసిన్ 1 గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి వరి పంటకు పిచికారి చేసుకొనవలెను దీని ద్వారా వివిధ రకాల తెగుల్ల యొక్క వ్యాప్తిని నివారించవచ్చును. ఖానాపూర్ మండల వ్యవసాయ అధికారి ,భోగ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు కష్టపడితేనే జీవితంలో అనుకున్న లక్ష్యం సాధ్యం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్: విద్యార్థులు తమ భావి జీవితం కోసం కష్టపడి చదవాలని, కష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే సుమారు రూ.7 లక్షల విలువైన నీట్, జేఈఈ, తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను హసన్ పర్తి జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ఐపీఎస్ అధికారి , సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్, దాతలైన పారిశ్రామికవేత్త సత్యనారాయణ, ఉదయ్ లు కలెక్టర్ చేతుల మీదుగా కళాశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ ప్రావీణ్య, సంగారెడ్డి ఎస్పీ రూపేష్ హసన్పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లోని తరగతి గదులను, పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కళాశాలకు, పాఠశాలలకు పోటీ పరీక్షల పుస్తకాలు, మౌలిక వసతులను కల్పిస్తున్నారంటే వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునేందుకేనని పేర్కొన్నారు. కళాశాలకు అందించిన పోటీ పరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకుని మంచి విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్, మెడిసిన్ మీరు ఏది కోరుకుంటే దానిలో చేరాలన్నారు. భవిష్యత్తులో మంచి ఉద్యోగంలో స్థిరపడాలన్నారు. విద్యార్థులు ఏదో ఒక రోజు ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు అవ్వాలనే ఉద్దేశంతోనే ఏ సహాయ సహకారాలు కావాలన్నా ఐపీఎస్ అధికారి రూపేష్, ప్రభుత్వం నుండి అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే విజయం సాధించగలుగుతారని అన్నారు. విజయం సాధించడానికి చాలా కష్టపడాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు కళాశాల దశ అనేది ఎంతో కీలకమని, ఇంటర్మీడియట్లో సరిగ్గా చదివితేనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఐపీఎస్ అధికారి రూపేష్, దాతలు సత్యనారాయణ, ఉదయ్ లు అందించిన పోటీ పరీక్షల పుస్తకాలు ఎంతో ఉపయోగకరమైనవని, నీట్, జేఈఈ అడ్వాన్స్ కు సన్నద్ధమయ్యేందుకు దోహదపడతాయన్నారు. దాతలు అందించిన పుస్తకాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకునే విధంగా అధ్యాపకులు చూడాలన్నారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. హసన్పర్తి జడ్పీ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఒక పాఠశాలకు రూ.3.7లక్షలు, మరొక పాఠశాలకు రూ.2 లక్షల ను మంజూరు చేయగా ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. అదనంగా ఇంకా వివిధ అభివృద్ధి పనులను పూర్తిచేసే నిమిత్తం రూ.5-10 లక్షలు అవసరమని అడిగారని, మిషన్ భగీరథ పైపు లైన్, డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు, చిన్నచిన్న మరమ్మత్తు పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో పూర్తిచేసేందుకు వెంటనే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో చదువుతున్న పిల్లల భవిష్యత్తును ఆలోచించి పనులు నాణ్యతగా ఉండే విధంగా పూర్తిచేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సూచించారు. ఐపీఎస్ అధికారి రూపేష్ తాను చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా తన వంతు సహాయ సహకారాలను అందిస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి విద్యార్థులలో ఎంతో స్ఫూర్తిని నింపుతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు కూడా భవిష్యత్తులో



మంచి స్థాయికి చేరుకొని తాము చదువుకున్న పాఠశాలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. హసన్ పర్తి జెడ్పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ఐపీఎస్ అధికారి అయిన సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకున్నానని పేర్కొన్నారు. తాను ఈ పాఠశాలలో చదువుకుంటున్నప్పుడు హోప్ స్వచ్ఛంద సంస్థ పాఠశాలకు కలెక్టర్, ఎస్పీలను ఆహ్వానించేవారని అన్నారు. దమయంతి మేడం కలెక్టర్ గా ఉన్నప్పుడు పాఠశాలకు వస్తుండగా ఘనంగా స్వాగతం పలికారని ఆ క్షణాలు నాకు ఇంకా గుర్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలను అందిస్తున్నామని, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రావాలని ఆహ్వానించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ వచ్చి మాట్లాడితే ఎంతోమంది విద్యార్థుల్లో స్ఫూర్తి నింపినట్లు అవుతుందని తెలిపారు. గత రెండు వారాల క్రితం పాఠశాలను సందర్శించానని, అదేవిధంగా తమ కాలనీలోని విద్యార్థులతో మాట్లాడగా ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న విషయం తెలుసుకున్నట్లు చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడగా హసన్పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు చాలా మంచి ర్యాంకులు వస్తున్న విషయం తెలిసిందన్నారు. అలాంటి ప్రతిభ కలిగిన విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తే ఇంజనీరింగ్, మెడిసిన్, ఐఐటీ, నీట్ సీట్లను సాధించగలుగుతారని భావించి వెంటనే కళాశాల ప్రిన్సిపల్ తో మాట్లాడినట్లు తెలిపారు. కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు కావాలని చెప్పగా తనతోపాటు మరి కొంతమంది పోలీస్ డిపార్ట్మెంట్ వారి



సహకారంతో ఈ పుస్తకాలను అందించినట్లు తెలిపారు. సుమారు 7 లక్షల రూపాయలతో కార్పొరేట్ కళాశాలలో ఏవైతే పుస్తకాలను విద్యార్థులకు అందిస్తారో అలాంటి పుస్తకాలని అందించినట్లు తెలిపారు. అందించిన పుస్తకాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హసన్పర్తి లోని జడ్పీ బాలుర, బాలిక ఉన్నత పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతుల కల్పనకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. గణేష్ నిమజ్జనం పూర్తయిన తర్వాత పూర్వ విద్యార్థులతో కలిసి శ్రమదానంతో పాఠశాలలో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. అందరం చొరవ తీసుకుంటే మోడల్ స్కూల్ గా, మోడల్ కాలేజీ గా తీర్చిదిద్దవచ్చునని అన్నారు. అందిస్తున్న ప్రోత్సాహంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు చదువుకోవడానికి పుస్తకాలు, ఇతర మౌలిక వసతులు కల్పించడానికి , కెరీర్ గైడెన్స్, స్టడీ స్కాలర్షిప్లను కూడా వివిధ సంస్థలతో మాట్లాడి అందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థుల్లో చదవాలనే తపన కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులను తమ సొంత బిడ్డ లాగా భావించి చదువుల్లో మంచి ప్రతిభ కనబరిచే విధంగా ప్రోత్సహించాలని కోరారు. బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధికి పారిశ్రామికవేత్త సత్యనారాయణ రూ. 18 లక్షలు, ఉదయ్ రూ.7 లక్షలను చెక్కుల ద్వారా అందిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ లను హసన్పర్తి పోలీస్ టీం ప్రతినిధులు, జడ్పీ బాలుర బాలికల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు పుష్పగుచ్ఛాలను అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దాతలు సత్యనారాయణ, ఉదయ్, స్థానిక తహసీల్దార్ ప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సునీత, బాలుర ఉన్నత పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు సముద్రాల రామ నరసింహాచార్యులు, ప్రధానోపాధ్యాయులు సుమాదేవి, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఈ దేశ మూల వాసుల పైన వలస వాదుల దాడి అత్యంత హేయమైన చర్య

**ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి**

**లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షించాలి**

**ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో**

**మండల కేంద్రంలో మహిళతో భారీ ర్యాలీ**

**ఆదివాసీ మహిళలకు రక్షణ కల్పించాలంటు హోరెత్తిన నినాదాలు**

వెంకటాపురం నూగూరు సెప్టెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్: ఎవరికి ఎటువంటి హాని చేయని ఆదివాసీల పైన దాడులు జరుగుతూ ఉండడం దుర్ద ృష్ట కరమని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి అన్నారు.కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలో ఆదివాసీ మహిళపై లైంగిక దాడి జరిపిన నిందితుడిని కఠినంగా శిక్షించి, ఆదివాసీ మహిళలకు రక్షణ కల్పించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి డిమాండ్ చేశారు. ఇటీవల ఆదివాసీ



మహిళపై జరిగిన లైంగిక దాడిని నిరసిస్తూ.. వెంకటాపురం మండల కేంద్రంలో ఏ ఎన్ ఎస్ ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహానికి ఆదివాసీ వీర మహిళలు పూల మాలలు వేసి ర్యాలీగా బయలు దేరి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి మానవ హారం నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ గా వెళ్లి అనంతరం ఏ ఎస్సై రామచందర్ నాయక్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. షేక్ ముగ్దూం పైన కేసు నమోదు చేయాలని కోరారు. ఆదివాసీ గూడెల్లో మహిళలకు రక్షణ కరువైందని , మహిళపై దాడి జరిగిన వారం రోజుల తర్వాత జైనూర్లో ఘర్షణ జరిగితే ప్రభుత్వం అమాయకులు అయిన ఆదివాసీల పైన కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ మహిళల పైన ఇలాంటి పైశాసిక ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ దేశ ములవాసుల పైన ముప్పేట దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి ఎటువంటి హాని చేయని ఆదివాసీల పైన దాడులు జరుగుతూ ఉండడం దుర్ద ృష్ట కరం అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా లోని చెంచు తెగకు చెందిన ఆదివాసీ మహిళను వారం రోజుల పాటు ఈశ్వరమ్మ పైన హత్యాచారం చేసి దాడులు చేసిన దోషుల జాడ లేదన్నారు. తొమ్మిది నెలల పాలనలో 1900 వందల కేసులు రాష్ట్రంలో నమోదు కావడం దిగ్భ్రాంతి గురి చేస్తోందన్నారు. ఈ దేశంలో జంతువులకు ఉన్న విలువ ఆదివాసీలకు లేదన్నారు. మహారాష్ట్ర లోని నంద భాయి అనే బిల్లు తెగకు చెందిన ఆదివాసీ మహిళను గిరిజనేటరుడు హత్యాచారం చేసిన కేసులో దేశ అత్యున్నత న్యాయ స్థానం ఈ దేశ మూల వాసుల పైన దాడి చేస్తే సహించేది లేదని చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశానికి వలస వచ్చిన గిరిజనేతరులు మూల వాసుల పైన దాడులు చేయడం హేమైన చర్య అని కోర్టు స్పష్టం చేసిందన్నారు. నేడు గిరిజన ప్రాంతాల్లోకి వచ్చిన వలస గిరిజనేతరుల కారణంగానే ఆదివాసీల ఉనికికి ప్రమాదం సంభవిస్తున్నట్లు తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో ఉన్న అక్రమ వలస దారులను ప్రభుత్వం




తక్షణమే పంపించాలి .షెడ్యూల్డు ప్రాంతాల్లో ఆదివాసీల మాన,ప్రాణాలకు ఎటువంటి రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఆదివాసీల పైన వలస గిరిజనేతరుల మూక దాడులు అనేకం జరిగే అవకాశం ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో దాడులకు పాల్పడుతున్న వలస గిరిజనేటరుల నుండి ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జైనూరు ఘటనలో ఆదివాసీ మహిళకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. దేశం లో ఇలాంటి ఘటనలు ఉన్నత వర్గాల వారికి జరిగితే బుద్ధి జీవులు, స్వచ్ఛంద సేవా సంస్థలు తీవ్రంగా ఖండించే వారని అన్నారు. ఆదివాసీ మహిళా కాబట్టే పైన తెల్పిన వర్గాల వారు స్పందించ లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో మణిపూర్ లాంటి ఘటనలు అనేకం జరిగే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో మండలం లోని మహిళలు భారీగా పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మోడెం నాగరాజు, మడకం రవి, రాజేష్, మహేష్, యెట్టి ఝాన్సి, నారాయణమ్మ, సురేందర్, మంతయ్య తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చైర్పర్సన్



పరకాల,సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలోని మమత నగర్, పిట్టవాడ, మాదారం పోచమ్మ గుడి శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల లో భాగంగా శనివారం పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ, పరకాల ఎస్త్స రమేష్బాబులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడారు. కార్య క్రమంలో కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రులలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాలు



కాజిపేట్ సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని కాజీపేట పట్టణం 62వ డివిజన్లో విష్ణుపురి గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా వెస్లీ హై స్కూల్ ప్రిన్సిపాల్ రామచంద్రమూర్తి, ఆటో జానీ యూత్ అసోసియేషన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి మండప ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా భగవంతుడు గణపతి ఆశీస్సులతో విఘ్నాల తొలగి విజయాలు సాధించాలని, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రజలందరూ చల్లగా ఉండాలని మహా గణనాధుని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి శ్రావణ్, చిట్టి, శ్రీధర్, శివరాం, రాజేష్, విజయేందర్, రాజ్ కుమార్, ఈశ్వర్, అరుణ్, వంశీ, కిరణ్, యూత్ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



## దేవాలయ భూమికి హద్దుల ఏర్పాటు



స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) సెప్టెంబర్14,మేజర్ న్యూస్( సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన సర్వేనెంబర్ 229 లోగల దేవాలయ భూమిలో అక్రమంగా ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను ఎండోన్మెంట్ అధికారులు శనివారం తొలగించి చదును చేశారు. అదేవిధంగా ఆ భూమికి హద్దురాళ్లను,హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఎవరైనా దేవాలయ భూమిని దురాక్రమణచేస్తే వారిపై చట్ట పర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ నల్గొండ భువనగిరి జిల్లా పరిశీలకులు ఎం.వెంకటలక్ష్మి , ఆలయ ఇంచార్జ్ ఈవో సల్వాది. మోహన్ బాబు ,జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



జఫర్ గడ్, సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) సెయింట్ థామస్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న గ్రామానికి చెందిన రాజ్ కుమార్ అనే విద్యార్థి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడంతో శనివారం ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పరామర్శించి విద్యార్థి పార్థివ దేహం పై పూలమాలేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు పసునూరి మహేందర్ రెడ్డి, కడారి శంకర్, పులి ధనుంజయ్ తదితరులు ఉన్నారు.రాజ్ కుమార్ మూతిపై విచారణ జరిపించాలి ఉప్పుగల్లు గ్రామానికి చెందిన విద్యార్థి రాజకుమార్ ఆత్మహత్యపై విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకుడు ఉమేష్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాడు శనివారం విద్యార్థి కుటుంబాన్ని ఆయన పరామర్శించి అంత్యక్రియలో పాల్గొన్నారు.

## మహాలక్ష్మి లబ్ధిదారులకు పత్రాల పంపిణీ

## 30 వ వార్డ్ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14 (మేజర్ న్యూస్); కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు 30 వార్డు కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్ సంబంధిత పత్రాలను శనివారం పంపిణీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను పగడ్బందీగా అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. జనగామలో అభయహస్తం కార్యక్రమం ద్వారా 500 రూపాయలకే ఎల్పిజి సిలిండర్ను అందించాలని లక్ష్యంతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ద్వారా ఎంపిక చేయబడ్డ లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను జారీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్, కాంత సమాఖ్య అధ్యక్షులు గూడెం విజయ ,పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులో పేరు చెక్ చేసుకోండి

### మొగుళ్లపెల్లి ఎంపీడీవో హుస్సేన్



మొగుళ్ల పల్లి, సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : మొగుళ్లపల్లి మండలలో ని గ్రామపంచాయతీలలో ఈ నెల 13 తేది శుక్రవారం రోజున గ్రామాల్లో ని వార్డుల వారీగా ఓటర్ లిస్టును ప్రచురించడం జరిగిందని మొగుళ్ళ పల్లి ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్టులో వార్డుల పరంగా ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే 14వ తేదీ శనివారం నుండి మళ్ళీ 21వ తేదీ శనివారం వరకు ఆయా గ్రామ పంచాయతీలలో లిఖితపూర్వకంగా రాసి గ్రామపంచాయతీ కార్యదర్శి కి అందజేయాలని కోరారు. గ్రామ ప్రజలందరూ గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## కొత్తపల్లి రోడ్డుపై గుంతలు పూడ్చిన పోలీసులు

### బంగారం,డబ్బులు బ్యాంకులో దాచుకోవాలి

### స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మ



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 14,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రం నుంచి కొత్తపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలమయమై వాహదారులకు ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయంపై స్పందించిన ఏసీపీ బీమ్ శర్మ,సీఐ జి వేణులు గ్రామస్తుల సహకారంతో గుంతలలో మొరం పోయించి తాత్కాలిక మరమ్మతులు చేయించారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ సెలవుల దృష్ట్యా ఊరికి వెళ్ళే ప్రజలు తమ విలువైన డాక్యుమెంట్లు,బంగారం,డబ్బులను బ్యాంకు లాకార్లో దాచుకోవాలని లేని యెడల ఎవరైనా ఒకరు ఇంట్లో ఉండాలని తెలిపారు. ఎందుకంటే దొంగలు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఏసీపీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోవిందు రాజయ్య,మాజీ ఉపసర్పంచ్ ముక్కెర మహేందర్, గ్రామస్తులు కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,కానిస్టేబుల్ గుంజ కుమారస్వామి,చాగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి లబ్ధిదారులకు పత్రాల పంపిణీ

## 30 వ వార్డ్ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14 (మేజర్ న్యూస్); కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు 30 వార్డు కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్ సంబంధిత పత్రాలను శనివారం పంపిణీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను పగడ్బందీగా అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. జనగామలో అభయహస్తం కార్యక్ర మం ద్వారా 500 రూపాయలకే ఎల్పిజి సిలిండర్ను అందించాలని లక్ష్యంతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ద్వారా ఎంపిక చేయబడ్డ లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను జారీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్, కాంత సమాఖ్య అధ్యక్షులు గూడెం విజయ ,పలువురు మహిళలు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి కి ఘనమైన నివాళి

## బూడిది గోపి సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14 (మేజర్ న్యూస్); ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకు వెళ్లడమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘనమైన నివాళి అని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు.శనివారం జనగామ పట్టణం లోని వెంకన్న కుంట ప్రాంతంలో నిర్వహించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలను చైతన్య పరుస్తూ హక్కులను సాధించే దిశలో ముందున్న ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, సిపిఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి నిరంతర పోరాట యోధుడని ఆయన సేవలు భారతదేశం మరువదని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు పాము కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సీనియర్ సిపిఎం నాయకులు పాము కృష్ణమూర్తి ,కాంగ్రెస్ నాయకులు ఆకుల లక్ష్మయ్య జనగామ జాక్ నాయకులు మంగళంపల్లి రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి చదువుకునే రోజులలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యల పైన విద్యార్థులను సమీకరించి ఉద్యమాలు చేపట్టాడని గుర్తు చేశారు. కార్మికులు,కర్షకులు, మహిళా, యువజన ,రైతు, ఉద్యోగ రంగాలవారీగా అనేక ఉద్యమాలను నిర్మించాడని, ప్రజా





సమస్యలపై పోరాడుతున్న వారికి అండగా నిలబడ్డారని తెలిపారు.ముఖ్యంగా ఈదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రభుత్వరంగ సంస్థలను కాపాడినప్పుడే ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలకు రిజర్వేషన్లు అమలు కావడానికి అవకాశం ఉంటుందని ఉపాధి ఉంటుందని ప్రభుత్వ రంగ పరిరక్షణకు పార్లమెంటు వేదికగా అలాగే పార్లమెంట్ యేతర పోరాటాలను నిర్మించాడని తెలిపారు. దేశంలో ఏకపార్టీ గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా1996 సంవత్సరంలో యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఆతరువాత 2004 సంవత్సరం యూపీఏ వన్ ప్రభుత్వాన్ని తీసుకురావడంలో కీలక భూమిక పోషించారని ఈ కాలంలో ఉపాధి హామీ పథకాన్ని అటవీ హక్కుల చట్టాన్ని సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించాలని తెలిపారు.అలాగే దేశంలో రిటైల్ రంగంలో విదేశీ పెట్టుబడులను అడ్డుకోవడంలో ఏనలేని కృషి చేశారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో రెండు పర్యాయాలు పార్లమెంటు ఎగువ రాజ్యసభలో విశేష కృషి చేసి ప్రజాపక్షం నిలిచారని అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా పేరు తెచ్చుకుని దేశంలో లౌకిక విలువలను,, ప్రజాస్వామ్యాన్ని ఫెడరలిజాన్ని కాపాడడం కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. తాను జీవించినంత కాలం ప్రజల కోసమేపనిచేశాడన్నారు. తన పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ఇవ్వాలని కోరుకున్న గొప్ప మానవతావాది సీతారాం ఏచూరి అని అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి మునీర్, సిలివేరు రాజయ్య, కందుల రమ ,పాము అంజమ్మ వార్డు ప్రజలు అమర మంగమ్మ జయమ్మ ,వెలిశాల యాదగిరి, ధర్మయ్య, జేపీసీ నాయకులు తుంగ కౌశిక్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు యాకన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డిఆర్‌సి ఓఎలను, ఎ.ఆర్.సి ని వెంటనే ప్రవేశపెట్టాలి

### తెలంగాణ ఆల్ ప్యాషన్ రిటైర్డ్ అసోసియేషన్



కాజీపేట సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణా ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఖాజీపేట యూనిట్ సమావేశము అధ్యక్షులు విశ్వనాథం ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధాన కార్యదర్శి మల్లేశం ప్రారంభించి నివేదికను సమర్పించారు. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులుగా హాజరైన పెండ్యాల బ్రహ్మయ్య మాట్లాడుతూ వాయిదా బడిన ఎస్ డి ఆర్ సి ఓ ఎ లను, పి.ఆర్.సి ని వెంటనే ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వెల్నెస్ సెంటర్లలో నిష్ణాతులైన డాక్టర్లు ఉండటం లేదని వారు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వీరన్న మాట్లాడుతూ మెడికల్ రీఎంబర్స్మెంట్ బిల్లులు సంవత్సరాలకు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బి ఆంజనేయులు, జిల్లా బాధ్యులు శ్రీమతి మేరీ, రఘుపతిరావు, సారంగపాణి, కొమరయ్య, ఆనందం, బ్లూ చీఫ్ బ్రాంచ్ మేజర్ ఎం.డి రజాకర్, మొదలైన వారు పాల్గొన్నారు.

## విద్యానికేతన్ స్కూల్ లో మాక్ పోలింగ్



కాటారం ,సెప్టెంబర్ 14 , మేజర్ సూర్య న్యూస్: కాటారం విద్యానికేతన్ స్కూల్ లో శనివారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు పోలింగ్ పై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు కరస్పాండెంట్ బుర్ర వెంకటేష్ గౌడ్ తెలిపారు. విద్యానికేతన్ ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా నమూనాఎన్నికల్లో పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు విద్యార్థినీ, విద్యార్థులు బారులు తీరారు. నామినేషన్లు దాఖలు చేయడం, బ్యాలెట్ పేపరు ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఎన్ని కల్లో గెలుపొందిన విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఓటర్లుగా,అభ్యర్థులుగా, ఎన్నికల అధికారులుగా, పోలీసులుగా విద్యార్థులు వ్యవహరించారు. దీంతో విద్యానికేతన్ పాఠశాల లో ఎన్నికల వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సుజరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డ్ హనుమంతరావు నగర్ కాలనీ లో గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. స్థానిక మాజీ వార్డు కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ, ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణనాథుడు అందర్నీ సంతోషంతో చూడాలని అన్నారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ కమిటీ వేమూరి సర్వయ్య, తమటం రాము, దానబోయిన నర్సింహా, జినక సతీష్, కత్తుల చింటు, మాదాసు రాజు, మాదాసు కార్తీక్, బాదం ఉదయ్, అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## లోగల విఘ్నేశ్వరుడు మండపం వద్ద మహా అన్నదానం ప్రసాదం



వెంకటాపురం నూగూరు సెప్టెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో రజక వీధిలోశ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి మండపం వద్ద మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములతో పాటు అన్నదానం ప్రసాదం స్వీకరించారు . కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిరంతరం గత కొన్ని సంవత్సరాల నుండి భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు, గణేష్ ఉత్సవకమిటీ సభ్యులుమహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



కాటారం, సెప్టెంబర్ 14, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు.కొత్తపల్లి గ్రామం లో ఇటీవలే మృతి చెందిన బోగిరి ప్రవళిక కుటుంబాన్ని, కోట రాజయ్య మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను,పాగే మల్లయ్య అనారోగ్యము తో బాధపడుతుండగ వారిని పరామర్శించారు. నస్తురుపల్లి గ్రామంలో ఇటీవల మెరిజాల వెంకటయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ,శంకరం పల్లి గ్రామంలో ఇటీవల కందికొండ వైష్ణవి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.పోత శ్రావణ్ కంటి ఆపరేషన్ చేయించుకోగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పుట్ట మధు వెంట మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పూర వేంకటేశ్వర రావు, జక్కు శ్రవణ్,గాలి సదవలి, ఉప్పు సంతోష్, కొండపర్తి రవి, కొండ తిరుపతి, పొడేటి లింగయ్య, , నస్తుర్పల్లి మాజీ సర్పంచ్ నిట్టురి శేఖర్, జాగిరి మహేష్ , తాటి రాజ్ కుమార్, పెద్ది లక్ష్మయ్య, పాగే రవికుమార్, కన్నీరు స్వామి, పాగే సమ్మయ్య, అజ్మీరా దేవ నాయక్ ,రజాకర్ తదితరులు పాల్గొన్నారు.